TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

సంపుటి: 03 సంచిక: 31 శుక్రవారం 18 ఏప్రిల్ 2025 ఎడిటర్: సీతార్ల సురేష్ పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119


## నేడు ప్రపంచ వారసత్వ దినోత్సవం

అంతర్జాతీయ చారిత్రిక కట్టడాల దినోత్సవాన్ని (ప్రపంచ వారసత్వ దినోత్సవం) ప్రతి ఏట ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితిలోని సభ్యదేశాలు వారసత్వ సంపద పరిరక్షణకోసం ఒకరికొకరు వివిధ అంశాలలో పరస్పరం సహకరించుకోవాలన్న ప్రధానలక్ష్యంతో ఈ ప్రపంచ వారసత్వ దినోత్సవం ఏర్పాటుచేయబడింది. ప్రపంచ దేశాలలోని వారసత్వ సంపద పరిరక్షణ అనే అంశంపై 'ఐక్యరాజ్య సమితి' (యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్), 'అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ సంఘం' సంయుక్త ఆధ్వర్యంలో ఆఫ్రికాలోని ట్యూనీషియాలో 1982, ఏప్రిల్ 18న ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు వారసత్వ సంపద పరిరక్షణకు చేయవలసిన పనులు, నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. అలా సదస్సు ప్రారంభమైన ఏప్రిల్ 18వ తేదీని 'ప్రపంచ వారసత్వ దినోత్సవం'గా ప్రకటించాలని యునెస్కోకి ప్రతిపాదనలు పంపగా,. 1983లో ఆమోదించి ఏప్రిల్ 18వ తేదిని ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం రోజున అంతర్జాతీయ పురాతన కట్టడాలు, స్థలాల పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి వారసత్వ సంపద ప్రాధాన్యతను తెలియజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 800 ప్రపంచ స్థాయి పురాతన కట్టడాలు, స్థలాలను గుర్తించి వాటిని పరిరక్షిస్తున్నారు. భారతదేశం నుండి ఇప్పటివరకు 40 ప్రదేశాలు యూనెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో భారత్ నుండి స్థానం సంపాదించాయి.

**సాంస్కృతిక ప్రదేశాలు మొత్తం 24 అందులో**

1.ఆగ్రా కోట (1983)
2.అజంతా గుహలు (1983)
3.ఎల్లోరా గుహలు (1983)
4.తాజ్ మహల్ (1983)
5.కోణార్క సూర్య దేవాలయం (1984)
6.మహాబలిపురం వద్ద గల కట్టడాల సముదాయం (1984)
7.గోవా చర్చిలు, కాన్వెంట్లు (1986)
8.ఫతేపూర్ సిక్రీ (1986)
9.హంపి వద్ద గల కట్టడాల సముదాయం (1986)
10.ఖజురహో కట్టడాలు (1986)
11.ఎలిఫెంటా గుహలు గుహలు (1987)
13.గ్రేట్ లివింగ్ చోళా టెంపుల్స్ (1987)
13.పట్టడకళ్ కట్టడాల సముదాయం (1987)
14.సాంచిలోని బౌద్ధ కట్టడాలు (1989)
15.హుమాయూన్ సమాధి (1993)
16.కుతుబ్ మీనార్ కట్టడాలు (1993)
17.భారతీయ పర్వత రైల్వేలు (1999)
18.బోధ గయాలోని మహాబోధి ఆలయ సముదాయం (2002)
19.భీమ్‌బేట్కా శిలా గుహలు (2003)
20.చంపానేర్ పవాగాద్ ఆర్కియాలజికల్ పార్క్ (2004)
21.ఛత్రపతి శివాజీ టెర్మినస్ (గతంలో విక్టోరియా టెర్మినస్) (2004)




22.ఎఱ్ఱకోట (2007)
23.జైపూర్ జంతర్ మంతర్ (2010)
24.రాజస్థాన్ హిల్ ఫోర్ట్స్ (2013)
25.రాణి కీ వావ్ (2014)
26.గ్రేట్ హిమాలయాస్ జాతీయ ఉద్యానవనం (2014)
27.బీహార్ లోని నలంద వద్ద ఉన్న నలంద మహావిహార పురావస్తు ప్రదేశం (2016)
28.ది ఆర్కిటెక్చరల్ వర్క్ ఆఫ్ లే కార్బ్యూసియర్ (2016)
29.చారిత్రాత్మక నగరం అహ్మదాబాద్ (2017)
30.విక్టోరియన్ అండ్ ఆర్ట్ డెకో ఎన్సెంబుల్ (ముంబై) (2018)
31.జైపూర్ (2019)
32.రామప్ప దేవాలయం (2021)
33.ధోలావీరా (2021) ఉండగా

**సహజసిద్ధమైన ప్రదేశాలు (6)**

1.కాజీరంగా జాతీయవనం (1985)
2.కియోలాడియో జాతీయ ఉద్యానవనం (1985)
3.మానస్ జాతీయ అభయారణ్యం (1985)
4.సుందర్‌బన్స్ జాతీయ ఉద్యానవనం (1987)
5.నందాదేవి, వాలీ ఆఫ్ ఫ్లవర్స్ నేషనల్ పార్క్ (1988)
6.పశ్చిమ కనుమలు (2012)
7.కాంచన్‌జంగ్ జాతీయ ఉద్యానవనం (2016)లు ఉన్నాయి.

## అగ్ని ప్రమాదాల నివారణకు డెమో



***జనం వెలుగు, బాల్కొండ:–*** మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని కేసిఆర్ కాలనీలో గురువారం అగ్ని ప్రమాదాలపై డెమో నిర్వహించడం జరిగింది. కరపత్రాల పంపిణీ చేసి, పోస్టర్స్ అతికించడం జరిగింది. ఎల్పిజి గ్యాస్ అగ్నిప్రమాదల నివారణ, సిలిండర్ అగ్ని ప్రమాదాలపై కూడా డెమో నిర్వహించడం జరిగింది. వంటింట్లో ఎల్పిజి సిలిండ ర్ తో పాటించవలసిన చిట్కాలను, మెళు కువలను, తీసుకోవాల్సిన జా గ్రత్తలను తెలియజేయడం జరిగింది. చుట్టూ ప్రక్కల జరిగే ఇతర అగ్ని ప్రమాదాల పట్ల ఎలా మసలుకోవాలి ఏ జాగ్రత్తలను ఎలా తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఫైర్ ఆఫీసర్ బి శేఖర్, ఫైర్ స్టేషన్ సిబ్బంది, బాల్కొండ కేసిఆర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వీధి రౌడిలా ఓ ఎంఎల్ఏ ప్రవర్తన

### బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి



***జనం వెలుగు బాల్కొండ:–*** పోలీసు ల మీదికే భౌతిక దాడులకు ఉసి గొల్పి ఓ వీది రౌడిలా బాల్కొండ ఎంఎల్ఏ ప్రశాంత్ రెడ్డి ప్రవర్తించిన తీరు పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూస్తు ఊరుకోదని బాల్కొండ నియోజకవర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి సునీల్ రెడ్డి హెచ్చరించాడు. బాల్కొండ నియో జక వర్గంలోని మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణికై ఓ మంత్రి నియోజకవర్గానికి వస్తే మంత్రిని గౌరవించలేని ఎంఎల్ఏ శాసన సభ్యత్వానికి అనర్హుడని ఆయన మండి పడ్డాడు. గతంలో ప్రశాంత్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు అడ్డుకోవాలంటే మాకు ఎంతటి పని అని ప్రజలను అయో మయానికి గురి చేయొద్దని, ఆనాడు కేవలం విజ్ఞాపనలు, అభ్యర్థనలను చేశామని ఏనాడు భౌతిక దాడులకు పాల్పడలేదని ఆయన అన్నాడు. నియోజకవర్గానికి మంత్రి వస్తు న్నాడని జీర్ణించుకోలేని ఎంఎల్ఏ ప్ర శాంత్ రెడ్డి పోలీసులపైన,కాంగ్రెసు నాయ కులపైన రౌడిలతో దాడులు చేయిం చాడని ఆయన ఆరోపించాడు. పోలీసులపై భౌతిక దాడికి పా ల్పడితే పోలీసులు లా అండ్ ఆర్డర్ ను కాపాడడం కోసం, పోలీసులకు లాఠి చార్జి చేయాల్సి వచ్చిందని ఆయన తెలిపాడు.

## పాదయాత్రకు రెడీ అవుతున్న కవిత

***జనం వెలుగు, హైదరాబాద్, ఏప్రిల్ 17:–*** రాజకీయాల్లో ఓ సక్సెస్ ఫార్ములా ఉంటుంది. ఓ ఫార్మాట్ ఉంటుంది. ఆ ఫార్ములా, ఫార్మాట్‌లలో ఎవరైనా ప్రయత్నిస్తే.. విజయం సాధిస్తే.. అదే దారిని మరికొందరు ఎంచుకుంటారు. ఏపీలో నారా లోకేష్ అనుసరించిన ఫార్ములా, ఫార్మాట్‌ను ఇప్పుడు తెలంగాణలో కవిత ఎంచుకుంటున్నారు. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ అని ఓ పుస్తకం పట్టుకుని ప్రచారం చేశారు. అందులో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు రాశానని అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటానని చెప్పేవారు. చర్యలు తీసుకోరేమో అన్న డౌట్ వద్దని చంద్రబాబు మంచి వారే కానీ తాను మాత్రం మూరు? డినని చెప్పేవారు. ఈ మాటలు క్యాడర్ మనసుల్లోకి వెళ్లిపోయాయి. ఆయన ఇమేజ్ పెరిగింది. విజయం కూడా లభించింది. ఇప్పుడు తెలంగాణలో కల్వకుంట్ల కవిత కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇలాంటి రాజకీయమే చేస్తున్నారు. కవిత తమ పార్టీ రంగు అయిన పింక్ బుక్ పేరుతో రాజకీయం చేస్తున్నారు. అలాగే కేసీఆర్ మంచోడే కానీ తాను కాస్త రౌడీ టైప్ అని స్వయంగా చెప్పుకున్నారు. తెలంగాణ రాజకీయాలు ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. కవిత తమ పార్టీ నేతలకు భరోసా ఇవ్వడానికి, ధైర్యం చెప్పడానికి%ా% కాంగ్రెస్ నేతలను బెదిరించడానికి లోకేష్ చూపిన మార్గాన్ని ఎంచుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కవిత ప్రకటన వైరల్ గా మారింది. బీఆర్ఎస్ సభకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు వస్తున్నాయని పార్టీ నేతలు ఆమెకు చెప్పడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. గతంలో లోకేష్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని కొంత మంది గుర్తు చేసుకుంటున్నారు. లోకేష్ తరహా రాజకీయం చేస్తున్న కవిత.. పాదయాత్ర ఆలోచన కూడా చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నేతసలు అనుకుంటున్నారు. అయితే ఇప్పటికే కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. వచ్చే ఏడాది ఆయన పాదయాత్ర ఉంటుంది. అందుకే కవిత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరకూ అంటే తనకు బాధ్యత ఇచ్చిన జిల్లా వరకూ పాదయాత్ర చేసే ఆలోచన చేయవచ్చని అంచనా వేస్తున్నారు. లోకేష్ ఫార్ములా మొత్తానికి అందర్నీ ఆకట్టుకుంటోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు హెచ్చరించారు. తాము పింక్ బుక్ లో అన్ని పేర్లు నమోదు చేసుకుంటున్నామని, అధికారుల నుంచి రాజకీయ నేతల పేర్ల వరకూ నమోదు



చేసుకుంటున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ కార్యకర్తలను, నేతలను వేధించిన వారిని వదిలపెట్టే ప్రసక్తి లేదని కవిత హెచ్చరించారు. రజతోత్సవ సభకు వరంగల్ లో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసిందని, ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటామని తెలిపారు. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదన్న కవిత బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదని ఎంఎల్సీ కవిత వ్యాఖ్యానించారు